# సర్వశక్తిగల దేవుని గూర్చి మీ పిల్లలకు వాక్యానుసారంగా బోధించండి

**If you have not yet read P-T study A0f, Trainers of Novice Shepherds, then please do so now.**

**ప్రార్థన :** "ప్రియమైన ప్రభువా, యెహోషువావలె నీకు లోబడడమెలాగో మా పిల్లలకు తల్లిదండ్రులు బోధించడానికి సహాయం చేయి"


ప్రస్తుతావసరాలకు మరియు స్థానిక ఆచారాలకు తగిన కార్యక్రమాలను ఎన్నుకొండి.

**1. మీ పిల్లలకు బోధించడానికి మీ హృదయాన్ని దేవుని వాక్యంతోనూ ప్రార్థనతోనూ సిద్ధపర్చుకొండి.**

**నేపథ్యం :** ఐగుప్తు బానిసత్వం నుండి దేవుడు తన ప్రజలను రక్షించిన తర్వాత, ఆయన వారికి వాగ్దానం చేసిన దేశంలోకి ప్రవేశించకుండా వారాయనకు అవిధేయులయ్యారు. ఆ దేశంలో నివసించే విగ్రహారాధికులైన దుష్ట ప్రజలకు వారు భయపడ్డారు. వారి అవిశ్వాసాన్ని బట్టి వారు 40 సంవత్సరాలపాటు అరణ్యంలో తిరుగులాడేలా పరిశుద్ధుడైన దేవుడు చేశాడు ఆ తర్వాత వారు యోర్దాను నదిని దాటినప్పుడు అదొక గొప్ప చారిత్రాత్మక సంఘటన అయ్యింది. ఎందుకంటే వాగ్దాన దేశంలోకి అడుగుపెట్టడానికి కావల్సిన విశ్వాసం మరియు ధైర్యం దేవుని ప్రజలకు చివరికి లభించింది.

**యెహోషువా 3:14–4:6**లో క్రింది విషయాలు కనుక్కోండి.

- యోర్దాను నది దగ్గర రాళ్ళకుప్ప వేయమని దేవుడు తన ప్రజలకెందుకు చెప్పాడు. *(జవాబు : యెహోషువ 4:6–7, పస్కా పండుగవలె ఆ రాళ్ళు కూడ దేవుడు చేసిన గొప్ప అద్భుతాలను పిల్లలు జ్ఞాపకముంచుకొనేలా చేస్తాయి. నిర్గమ 12:26–27 పోల్చి చూడండి)*
- ఇశ్రాయేలీయులలో ఎవరు ముందుగా యోర్దాను నదిలోకి దిగారు? అది ఎందువల్ల ప్రాముఖ్యమైన విషయం? *(జవాబు: యెహోషువ 3:14, నిబంధన మందసాన్ని మోస్తున్న యాజకులు ముందుగా యోర్దాను నదిలోకి దిగారు. దేవుని సన్నిధికి గుర్తుగా నిబంధన మందసం ఉంది గనుక వారికి ముందుగా దేవుడు నడుస్తున్నాడనడానికి సూచనగా వారు ముందు వెళ్ళారు. మన వాగ్దాన దేశమైన పరలోకానికి దారిని సరాళంచేస్తూ యేసు మనకు ముందుగా నడుస్తాడు)*
- నిబంధన మందసం మోస్తున్న యాజకులు నదిలో కాలుపెట్టగానే ఏం జరిగింది. *(యెహోషువ 3:15)*
- పన్నెండు గోత్రాల నాయకులు నది మధ్య నుండి ఏం తీసుకొని వచ్చారు? *(యెహోషువ 4:3)*
- నది నుండి తెచ్చిన రాళ్ళను నాయకులెక్కడ పెట్టారు? *(యెహోషువ 4:8)*



పిల్లలకు క్రైస్తవ ఉపదేశాన్ని మరియు క్రమశిక్షణను బోధించండి.

- పిల్లల కిచ్చే శిక్షణలో ఎక్కువ భాగం తండ్రులు ఇవ్వాలి. *(ఎఫెసి 6:4)*
- పిలల్లలో కలిసి ప్రతిరోజు ప్రార్థన మరియు బైబిల్ ధ్యానం చేయాలి *(ద్వితి 6 & 7 అధ్యాయాలు)*
- మీ పిల్లలకు దేవుని వాక్యాన్ని అందించండి. ఒక తరం నుండి ఇంకొక తరానికి దేవుని వాక్యం అందించబడాలి. *(కీర్తన 78:3–7)*

- దేవుని వాక్యాన్ని నేరుగా పిల్లలకు బోధించండి (ద్వితి 31:12) వారికి బైబిల్ కథలు చెప్పండి.
- చిన్నచిన్న పిల్లలు అభినయించాలి నోవహు గురించి చెప్పడానికి వారు జంతువుల పాత్రలు అభినయించాలి. కుందేళ్ళు దూకుతాయి, సింహాలు గర్జిస్తాయి.
- చిన్న పిల్లలు కొంత సేపటి వరకే తమ దృష్టిని ఒకచోట కేంద్రీకరించగలరు. కాబట్టి పెద్ద కథలు వినమని వారిని బలవంతపెట్టవద్దు.
- పెద్ద పిల్లలు చిన్న పిల్లలకు బోధించాలి. ఎప్పటికీ ఒకే వయసు పిల్లలను ఒక గుంపులో ఉంచకుండా అప్పుడప్పుడు మారుస్తూ ఉండండి.
- పెద్ద పిల్లలు బైబిల్ కథల నుండి నాటికలను ఆటలను లేదా మరేదైనా అంశాలను తయారుచేయాలి.
- తీవ్రమైన అంశాలను గూర్చి ప్రార్థించేటప్పుడు పిల్లలు పెద్దలతో కలిసి ప్రార్థించాలి. ఎజ్రా 10:1; 2 దిన వృ. 20:12-13.
- పవిత్రమైన దినాలను ఆచరించడంలోనూ పండుగలు జరుపుకోవడంలోనూ పిల్లలు పెద్దలతో కలిసి పాల్గొనాలి నెహెమ్యా 12:43.
- గంభీరమైన ఆరాధనలో పెద్దలతోపాటు పిల్లలూ పాల్గొనాలి. కీర్తన 148:13-15; మత్తయి 21:15-16.
- యేసు బోధనలను వినడానికి పిల్లలు పెద్దలతో కలవాలి మత్తయి 14:21.
- పిల్లలు సరిగ్గా నటించలేకపోయినా లేదా ఏదైనా తప్పు చేసినా ప్రేమతో సరిదిద్దండి కోపంతో కాదు. సామెతలు 23:13; హెబ్రీ 12:6-11
- పిల్లలకు కోపం తెప్పించకండి. పిల్లలను లేదా తల్లిదండ్రులను అసహ్యించుకోవడం శాపాన్ని తెస్తుంది. ఎఫెసి 6:1-4; మలాకి 4:6.
- అమాయకులైన పిల్లలు కోపంతో తిరుగుబాటు తనం చూపిస్తూ కీడుచేసే పనులు చేయకుండా చూడండి. మత్తయి 18:1-6.
- పిల్లలకు యేసు ప్రేమను మరియు క్షమాపణను గూర్చిన నిశ్చయత కలిగించండి. మార్కు 10:13-16.
- మీరు మీ పిల్లలను కూడా సరిదిద్ది, సరియైన మార్గంలో ఉంచగలిగినప్పుడే ఒక సహవాసానికి కాపరిగా బాధ్యత తీసుకోండి. 1 తిమోతి 3:4-5.

**2. మీ జతపని వారితో కలిసి వారమంతా చేయవల్సిన కార్యక్రమాల ప్రణాళికను తయారు చేసుకొండి.**

- గృహాలను దర్శించి, తల్లిదండ్రులు తమ పిల్లలకు ఇండ్లలో ఎలా బోధించాలో తెలియజేయండి.
- 1 అధ్యాయంలోని మార్గదర్శక సూత్రాలను ఉపయోగించి పిల్లలకు బోధించే వారికి కావల్సిన సూచనలివ్వండి.
- క్రైస్తవేతర కుటుంబాలను కూడా ఆహ్వానించి వారి పిల్లలు కూడా ఆనందించే కార్యక్రమాలలో వారిని పాల్గొనేలా చేయండి.

**3. మీ తోటి పనివారితో కలిసి ఆరాధన సమయం కొరకు కార్యక్రమాలను రూపొందించుకొండి.**

యోర్దాను నది దగ్గర రాళ్ళ కుప్పను పేర్చమని దేవుడు తన ప్రజలకు ఎందుకు చెప్పాడో వివరించండి. (1 భాగం చూడండి)

పిల్లలకు క్రైస్తవ ఉపదేశం మరియు క్రైస్తవ క్రమశిక్షణ నెలా ఇవ్వాలో వివరించండి.

దేవుని ప్రజలు యోర్దాను నదిని దాటిన విధానాన్ని నాటికగా ప్రదర్శించండి. పిల్లల సహాయం తీసుకోండి.

- పెద్దవారు-కథకుడు, యెహోషువా మరియు రాళ్ళు మోసిన నాయకుల పాత్రలు ధరించాలి. ప్రదర్శనకు ముందుగానే రాళ్ళను సిద్ధంగా ఉంచుకోవాలి.

- పిల్లలు ఇశ్రాయేలు ప్రజల పాత్రలను, మందసం మోసిన నలుగురు యాజకుల పాత్రలను ధరించాలి.

**కథకుడు :** యెహోషువ 3:14–17 నుండి కథలోని మొదటి భాగం చెప్పాలి. వాగ్దాన దేశంలోకి ప్రవేశించబోతున్న ఇశ్రాయేలీయులతో యెహోషువా ఏం చెప్తున్నాడో వినండి అనాలి.

**యెహోషువ :** మనమిప్పుడు యోర్దాను నదిని దాటబోతున్నాం అదిప్పుడు ఉరకలువేస్తూ నిండుగా ప్రవహిస్తున్నది. కాని మనం ఆరిన నేలమీద నడిచి వెళ్ళేలా దేవుడు చేస్తాడు. ఆయన ఏం చేయబోతున్నాడో వేచి చూడండి. యాజకులు నిబంధన మందసం మోస్తూ ముందుగా నదిలోకి దిగాలి.

**నలుగురు యాజకులు :** పెట్టెను లేపి తలలపై పెట్టుకొని నదిలోకి వెళ్ళినట్టుగా ముందుకు నడవాలి. తర్వాత "అటు చూడండి! నీరు రాశిగా ఏర్పడుతుంది" అంటూ ముందుకు వెళ్ళాలి.

**ఇశ్రాయేలు ప్రజలు :** (ఎంతమందైనా ఉండవచ్చు) యాజకుల వెనకే నడుస్తూ, చూడండి నది మధ్యలో ఆరిన నేల ఏర్పడింది. మనమిప్పుడు ఆరిన నేలమీద నడుస్తూ, నదిదాటి వెళ్ళవచ్చు.

**యెహోషువ మరియు ఇతర నాయకులు :** నడుస్తూ "ఎంత గొప్ప అద్భుతం!" దేవుడు మనకు తోడుగా ఉన్నాడు. దేవుడు నదిని పాయలుగాచేసి బంధించాడు. దేవుడే మనకు సహాయం చేస్తున్నాడు అంటూ ఒక్కొక్కరు ఒక మాట చెప్పాలి.

**కథకుడు :** యెహోషువా 4:1–7 నుండి కథలోని రెండవ భాగం చెప్పాలి తర్వాత యెహోషువా 12 గోత్రాల పెద్దలతో ఏం చెప్తున్నాడో వినండి అనాలి.

**యెహోషువా :** ఇప్పుడు అందరూ నది దాటారు మీలో నుండి 12 గురు బలమైన యౌవనస్థులను ఎన్నుకొండి వారు నది మధ్య నుండి పెద్ద రాళ్ళను తీసుకొని రావాలి. ఈరోజు దేవుడు మనకొరకు చేసిన అద్భుతాన్ని అవి మన పిల్లలకు, వారి పిల్లలకు జ్ఞాపకం చేస్తాయి.

**రాళ్ళు మోసేవారు :** బరువైన రాళ్ళు మోస్తున్నట్టుగా నటిస్తూ యాజకులు నిలబడిన చోట వాటిని పేర్చాలి.

**ఇశ్రాయేలీయులు :** ఈ రాళ్ళ కుప్పకు అర్థమేమిటి?

**యెహోషువా :** ఈరోజు దేవుడు మీకొరకు ఏం చేశాడో అవి జ్ఞాపకం చేస్తాయి.

**కథకుడు :** నాటిక అయిపోయిందని ప్రకటించి, సహాయపడిన వారందరికి కృతజ్ఞతలు తెలపాలి.

దేవుడు చేసిన కార్యాలను మనం జ్ఞాపకముంచుకోగల ఇతర విధానాలను చర్చించండి. విశ్వాసులు ఉదాహరణలివ్వాలి.

ఇంట్లో తమ పిల్లలకు బోధించడం ఏ విధంగా ఒక ఆశీర్వాదంగా మారిందో విశ్వాసులు సాక్ష్యమివ్వాలి.

పిల్లలు తాము సిద్ధపర్చుకున్న ఇతర అంశాలను పెద్దల ముందు ప్రదర్శించాలి.

**ప్రభురాత్రి భోజనం** పరిచయం చేయడానికి లూకా 11:10–13 చదవండి. మన పరలోకపు తండ్రి తన బిడ్డలమైన మనకు ఇచ్చిన మంచి బహుమానాలలో ప్రభు రాత్రి భోజనం ఒకటి అని వివరించండి.

**ఎఫెసి 6:4** అందరు కలిసి **కంఠస్థం** చేయండి.

ఇద్దరు లేదా ముగ్గురు చొప్పున గుంపులుగా ఏర్పడండి. ఒకరినొకరు ప్రోత్సాహించండి. ఒకరికొరకొకరు ప్రార్థించండి. ఇంట్లో పిల్లలకు స్వయంగా బోధించడం గూర్చి ప్రణాళికలు తయారు చేసుకోండి.

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net